

# మైక్రోఫైనాన్స్ పల్స్ రిపోర్ట్

సంచిక 14 – నవంబర్ 2022

# విశ్లేషణ అధికారులు


కిరణ్ సముద్రాల
వైస్ ప్రెసిడెంట్ - అనలిటిక్స్
kiran.samudrala@equifax.com

శృతి జోషి
అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ – అనలిటిక్స్
shruti.joshi@equifax.com

వందనా పాంచాల్
అసోసియేట్ మేనేజర్
vandana.panchal@equifax.com

సంజయ్ జైన్
జనరల్ మేనేజర్ ఈఆర్ డిఏ
erdav@sidbi.in

హాంగ్జో గిన్సువాన్ ముంగ్
అసిస్టెంట్ జెనెరల్ మేనేజర్, ఈ ఆర్ డి ఏవి
erdav@sidbi.in

వందిత శ్రీవాస్తవ
అసిస్టెంట్ మేనేజర్
erdav@sidbi.in

# సూచిక


| | |
|---|---|
| కార్యనిర్వాహక సారాంశం | 04 |
| సంక్షిప్తాలు మరియు పదకోశం | 05 |
| మైక్రో ఫైనాన్స్ పరిరంగం అవలోకనం | 06 |
| రుణ వితరణ పోకడలు | 09 |
| పరిరంగం రిస్క్ ప్రొఫైల్ | 12 |
| ఆకాంక్ష జిల్లాలు | 14 |
| కస్టమర్ స్థాయి విశ్లేషణ | 16 |
| ఎంక్వయిరీ విశ్లేషణ | 18 |

# కార్యనిర్వాహక సారాంశం

మైక్రో ఫైనాన్స్ పల్స్ 14 వ సంచిక జూన్, 2022 నాటికి సమర్పించబడిన డాటా యొక్క స్నాప్ షాట్ మరియు ఆ డాటా ఆధారంగా ఆ సమయంలో మైక్రో ఫైనాన్స్ పరిశ్రమ వృద్ధిని కవర్ చేసింది.

30 జూన్ 2022 నాటికి మైక్రోఫైనాన్స్ పరిశ్రమ యొక్క పోర్ట్‌ఫోలియో బకాయిలు రూ.266,541 కోట్ల దగ్గిర నిలిచింది, మరియు ఇందులో 1,041 లక్షల యాక్టివ్ రుణాలు మరియు 5 కోట్ల క్రియాశీల ప్రత్యేక రుణాలు ఉన్నాయి. ఈ పోర్ట్‌ఫోలియో బకాయిలలో బ్యాంకులు అత్యధికంగా సహకారాన్ని అందించాయి. త్రైమాసికం AMJ 22 లో పోర్ట్‌ఫోలియో బకాయిలలో NBFC-MFIలు మరియు SFBలు 90 శాతం సహకారాన్ని అందించాయి మరియు రుణ పంపిణీలలో 89 శాతం పంపిణీని అందించాయి. జూన్, 2021 నుండి జూన్ 2022 సమయంలో మైక్రో ఫైనాన్స్ పరిరంగం 20 శాతం వృద్ధిని చూసింది మరియు త్రైమాసికం పై త్రైమాసికం వృద్ధిలో మార్చి, 2022 నుండి జూన్, 2022 నాటికి 1 శాతం వృద్ధిని చూసింది. సంవత్సరం పై సంవత్సరం వృద్ధిలో NBFCలు జూన్ 2021 నుండి జూన్ 2022 సమయంలో 56 శాతం వృద్ధిని చూసింది.

త్రైమాసికం AMJ'21 పై AMJ'22 లో విలువ పరంగా రుణ వితరణ 116 శాతం సంవత్సరిక వృద్ధిని సాధించింది మరియు వాల్యూమ్ పరంగా రుణ వితరణ 92 శాతం వృద్ధిని సాధించింది. త్రైమాసికం AMJ' 21 పై AMJ' 22 లో NBFC లు రుణ వితరణ సొమ్ము పరంగా NBFC లు 265 శాతం అత్యధిక వృద్ధిని సాధించాయి మరియు రుణ వితరణ పరంగా 225 శాతం వృద్ధిని సాధించాయి. అత్యధిక రుణాలు 30 వేలఆ నుండి 40 వేల రూపాయల సగటు టికెట్ పరిమాణం కేటగిరి లో ఉన్నాయి మరియు ఇవి త్రైమాసికం AMJ' 21 పై AMJ' 22 లో 153 శాతం సంవత్సరిక వృద్ధిని సాధించాయి.

జూన్, 2021 తో పోలిస్తే జూన్, 2022 లో అన్ని రుణ అపరాధ బక్కెట్లు క్షీణించాయి. 60 నుండి 89 రోజుల రుణ అపరాధం మినహా, అన్ని రుణ అపరాధ బక్కెట్లు మార్చి, 2022 తో పోలిస్తే జూన్, 2022 లో క్షీణించాయి.

ఆకాంక్ష జిల్లాలలో జూన్ 30, 2022 నాటికి పోర్ట్ ఫోలియో బకాయిలు రూ. 37,124 కోట్ల దగ్గిర నిలిచాయి మరియు ఈ బకాయిలు జూన్ 2021 తో పోలిస్తే జూన్, 2022 లో 29 శాతం వృద్ధిని పొందాయి. రూ. 41,025 కోట్ల విలువ గల రుణాలు జులై 2021 నుండి జూన్ 2022 సమయంలో ఆకాంక్ష జిల్లాలలో వితరణ చేయబడ్డాయి.

25 వేల నుండి 50 వేల బకాయిల రుణాలలో NBFC లు అత్యధిక రుణ గ్రహీతలని కలిగి ఉండగా, SFB లు రెండవ స్థానంలో నిలిచాయి. లాభాపేక్ష లేని MFI లు రూ. 25 వేలు మరియు 25 వేల కన్నా తక్కువ బకాయిలని కలిగి ఉన్న రుణగ్రహీతలలో 50 శాతం వాటాని కలిగి ఉన్నాయి.

ఈ సంచికలో మేము ఇండెక్స్డ్ MFI ఎంక్వయిరీ వాల్యూమ్ విశ్లేషణను కూడా వివరించాము. COVID-19 రెండవ తరంగం తరువాత మైక్రో ఫైనాన్స్ పరిరంగం కొత్త రుణ విచారణలతో మెరుగుదల చూపించింది. మార్చి, 2021 నుండి జూన్, 2022 మధ్యలో, సెప్టెంబర్, 2021 నెలలో అత్యధిక రుణ విచారణలు కనిపించాయి. జూన్, 2021 తో పోలిస్తే జూన్, 2022 లో అధిక రుణ విచారణలు వచ్చాయి.

# సంక్షిప్తాలు మరియు పదకోశం

- Average Ticket Size (ATS) - సగటు టికెట్ పరిమాణం = Disbursed Amount / Number of Loans =

  మొత్తం పంపిణీ / రుణాల సంఖ్య
- Days Past Due (DPD) = డిపిడి - డేస్ పాస్ట్ డ్యూ – రుణ అపరాధ రోజులు
- Live POS or Borrowers or Active Loans = 0 to 179 DPD + New Accounts + Current
- Accounts =
- ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు లేదా రుణగ్రహీతలు లేదా క్రియాశీల రుణాలు = 0 నుండి 179 DPD + కొత్త ఖాతాలు + ప్రస్తుత ఖాతాలు
- Micro Finance Institution (MFI) = మైక్రోఫైనాన్స్ సంస్థ
- Portfolio Outstanding (POS) - పోర్ట్‌ఫోలియో బాకీలు
- Union Territory (UT) = కేంద్రపాలిత ప్రాంతం
- Aspirational Districts (AD) - Districts (currently 117 in no.) identified by NITI Aayog, GoI, in January 2018, for improvement to enhance Human Development Index, in turn, based on composite indicators like Health & Nutrition, Education, Agriculture & Water Resources, Financial Inclusion, Skill Development and Basic Infrastructure. యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ (AD) – మానవ అభివృద్ధి సూచిక కొన్ని మిశ్రమ సూచికల మీద ఆధారపడి ఉంటుంది. అవి ఆరోగ్యం మరియు పోషకాహారం, విద్య, వ్యవసాయం మరియు నీటి వనరులు, ఆర్థిక చేరిక, నైపుణ్య అభివృద్ధి మరియు ప్రాథమిక మౌలిక సదుపాయాలు. మానవ అభివృద్ధి సూచికని మెరుగుపరచడానికి నీతి ఆయోగ్, భారత ప్రభుత్వం జనవరి, 2018లో 117 జిల్లాలను ఆకాంక్ష జిల్లాలుగా లేదా యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్‌గా గుర్తించింది


  - 1-179 = 1 నుండి 179 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
  - 1-29 = 1 నుండి 29 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
  - 30-59 = 30 నుండి 59 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
  - 60-89 = 60 నుండి 89 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
  - 90-179 = 90 నుండి 179 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
  - 30 + రుణ అపరాధం = 30-179 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
  - 90 + రుణ అపరాధం = 90-179 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
  - AM**J'21 =** ఏప్రిల్ 2021 నుండి జూన్ 2021 వరకు
  - JAS'21 = జులై, 2021 నుండి సెప్టెంబర్, 2021 వరకు
  - OND'21 = అక్టోబర్, 2021 నుండి డిసెంబర్, 2021 వరకు
  - JFM'22 = జనవరి, 2022 నుండి మార్చి, 2022 వరకు
  - AMJ'22 = ఏప్రిల్, 2022 నుండి జూన్, 2022 వరకు



# మైక్రో ఫైనాన్స్ పరిరంగం అవలోకనం

# జూన్ 30, 2022 నాటికి మైక్రో ఫైనాన్స్ పరిరంగం స్నాప్ షాట్

| జూన్ 30, 2022 నాటికి స్నాప్ షాట్ | బ్యాంకులు | SFBs | NBFC-MFIs | NBFCs | Not for Profit MFIs | మొత్తం పరిశ్రమ |
|---|---|---|---|---|---|---|
| ప్రత్యేక ప్రత్యక్ష రుణగ్రహీతలు ('000) | 25,548 | 12,099 | 23,286 | 7,524 | 964 | 69,421 |
| క్రియాశీల రుణాలు ('000) | 38,975 | 16,161 | 39,139 | 8,576 | 1,279 | 104,130 |
| పోర్ట్ ఫోలియో (కోట్లలో ) | 98,445 | 44,810 | 95,671 | 25,232 | 2,383 | 266,541 |
| వితరణ సొమ్ము (కోట్లలో) – AMJ' 22 | 20,868 | 9,458 | 21,640 | 5,901 | 266 | 58,133 |
| సగటు టికెట్ పరిమాణం (₹) – AMJ' 22 | 37,743 | 45,118 | 38,756 | 44,482 | 44,380 | 39,830 |
| 30+ రుణ అపరాధం (POS) | 7.36% | 5.29% | 3.24% | 2.02% | 2.96% | 4.99% |
| 90+ రుణ అపరాధం (POS) | 2.32% | 1.99% | 1.58% | 0.79% | 1.12% | 1.85% |




MFI పరిరంగం యొక్క బుక్ సైజ్ జూన్ 30, 2022 నాటికి రూ. 266,541 కోట్ల దగ్గిర నిలిచింది

- పోర్ట్ ఫోలియో బకాయిలలో 37 శాతం అత్యధిక వాటాతో బ్యాంకులు అగ్ర స్థానంలో నిలిచాయి.
- పోర్ట్ ఫోలియో బకాయిలలో బ్యాంకులు, NBFC-MFiలు మరియు SFBలు 90 శాతం రుణాలు అందించాయి.
- పరిరంగం టికెట్ సైజ్ కన్నా SFBలు NBFC లు మరియు లాభాపేక్ష లేని MFI ల లో సగటు టికెట్ పరిణామము అధికంగా నిలిచింది.
- పరిరంగం రుణ అపరాధం కన్నా NBFC-MFI లు, NBFC లు మరియు లాభాపేక్ష లేని MFI లలో 30+ మరియు 90+ రోజుల రుణ అపరాధం తక్కువగా నిలిచింది.


Mfi సెగ్మెంట్ లో 5 కోట్ల ప్రత్యేక ప్రత్యక్ష రుణ గ్రహీతలు ఉన్నారు. ఈ ప్రత్యేక సంఖ్యలో తేడా కారణం రుణ గ్రహీతలు SFBs, బ్యాంకులు, NBFC-MFI లు, NBFC లు మరియు లాభాపేక్ష లేని MFI ల తో అనేక రుణాలు కలిగి ఉండడమే.

# మైక్రో ఫైనాన్స్ పరిరంగం అవలోకనం

పోర్ట్ ఫోలియో బకాయిలు (రూ కోట్లలో)

| రుణదాత రకం | జూన్' 21 | సెప్టెంబర్ '21 | డిసెంబర్ '21 | మార్చి' 22 | జూన్ '22 | Y-o-Y వృద్ధి % |
|---|---|---|---|---|---|---|
| బ్యాంకులు | 95,674 | 92,725 | 93,841 | 102,032 | 98,445 | 3% |
| SFBs | 35,345 | 36,863 | 39,675 | 44,134 | 44,810 | 27% |
| NBFC-MFIs | 72,856 | 79,932 | 84,065 | 94,481 | 95,671 | 31% |
| NBFCs | 16,140 | 14,621 | 16,337 | 19,155 | 25,232 | 56% |
| Not for Profit MFIs | 2,045 | 1,982 | 2,260 | 2,800 | 2,383 | 17% |
| మొత్తం పరిరంగం | 222,060 | 226,123 | 236,178 | 262,602 | 266,541 | 20% |
| Q-o-Q వృద్ధి రేటు % | | 2% | 4% | 11% | 1% | |

## రుణదాత రకం ప్రకారం మార్కెట్ వాటా




- జూన్, 2021 తో పోలిస్తే జూన్, 2022 లో మైక్రో ఫైనాన్స్ పరిరంగం 20 శాతం పెరిగింది మరియు త్రైమాసికం పై త్రైమాసికం వృద్ధిలో మార్చి, 2022 పై జూన్, 2022 లో 1 శాతం వృద్ధిని చూసింది.
- NBFCలు సంవత్సరం పై సంవత్సరం వృద్ధిలో జూన్, 2021 పై జూన్, 2022 లో 56 శాతం దగ్గర అత్యధిక వృద్ధిని చూసింది.




# రుణ వితరణ పోకడలు

# సంస్థ వారీగా రుణ వితరణ పోకడలు

వితరణ చేసిన రుణాల సంఖ్య (లక్షలలో)

| రుణదాత రకం | AMJ' 21 | JAS'21 | OND' 21 | JFM' 22 | AMJ' 22 |
|---|---|---|---|---|---|
| బ్యాంకులు | 42 | 79 | 70 | 94 | 55 |
| SFB లు | 10 | 36 | 29 | 30 | 21 |
| NBFC-MFIలు | 19 | 69 | 65 | 79 | 56 |
| NBFC లు | 4 | 9 | 13 | 17 | 13 |
| లాభాపేక్ష లేని MFI లు | 1 | 2 | 3 | 4 | 1 |
| మొత్తం పరిశ్రమ | 76 | 195 | 180 | 224 | 146 |

**రుణదాత రకం ప్రకారం మార్కెట్ వాటా**




- కోవిడ్-19 మహమ్మారి రెండవ వేవ్ నుండి MFI పరిరంగం కోలుకుంటోంది. ఈ మెరుగుదల వలన సంవత్సరిక వృద్ధిలో త్రైమాసికం AMJ'21 పై AMJ'22 లో రుణ వితరణాలు 116 శాతం వృద్ధిని సాధించింది మరియు వాల్యూమ్ పరంగా 92 శాతం వృద్ధిని సాధించింది
- రుణ వితరణ సంఖ్య మరియు రుణ వితరణ సొమ్ములో NBFC లు AMJ'21 పై AMJ'22 లో అత్యధిక వృద్ధిని సాధించాయి.



నిరాకరణ: సభ్యుల నుండి స్వీకరించిన నవీకరణల ఆధారంగా మునుపటి అన్ని త్రైమాసికాల యొక్క సోర్సింగ్ డేటా నవీకరించబడింది

# పరిరంగం టికెట్ సైజ్ పోకడలు

వితరణ అయిన రుణాల సంఖ్య (లక్షలలో)

| టికెట్ సైజ్ | AMJ' 21 | JAS' 21 | OND' 21 | JFM' 22 | AMJ' 22 | Y-o-Y వృద్ధి రేటు % |
|---|---|---|---|---|---|---|
| 0K-10K | 10 | 18 | 10 | 11 | 6 | -40% |
| 10K-20K | 7 | 20 | 13 | 16 | 9 | 29% |
| 20K-30K | 13 | 34 | 25 | 30 | 17 | 31% |
| 30K-40K | 17 | 48 | 51 | 64 | 43 | 153% |
| 40K-50K | 11 | 30 | 31 | 39 | 28 | 155% |
| 50K-60K | 9 | 25 | 24 | 30 | 21 | 133% |
| 60K Plus | 9 | 20 | 26 | 34 | 22 | 144% |
| మొత్తం | 76 | 195 | 180 | 224 | 146 | 92% |
| Q-o-Q రుణ వితరణ వృద్ధి రేటు % | - | 157% | -8% | 24% | -35% | - |
| దేశం మొత్తం ATS (₹) | 35,438 | 35,299 | 39,194 | 40,080 | 39,830 | 12% |
| Q-o-Q ATS వృద్ధి రేటు % | - | -0.4% | 11% | 2% | -1% | - |

వితరణ చేసిన రుణాల సంఖ్య




- 30k-40k టికెట్ సైజు కేటగిరీలో అత్యధిక సంఖ్యలో రుణాలు ఇవ్వబడ్డాయి మరియు AMJ' 21 పై AMJ' 22 లో 153 శాతం వార్షిక వృద్ధిని సాధించింది.
- AMJ'21 పై AMJ'22 లో సగటు టికెట్ పరిమాణం 12 శాతం పెరిగింది

నిరాకరణ: సభ్యుల నుండి స్వీకరించిన నవీకరణల ఆధారంగా మునుపటి అన్ని త్రైమాసికాల యొక్క సోర్సింగ్ డేటా నవీకరించబడింది

# పరిరంగం రిస్క్ ప్రొఫైల్




# రుణ అపరాధ పోకడలు

1-179 days past due

| త్రైమాసికం | 1-29 రోజుల అపరాధం | 30-59 రోజుల అపరాధం | 60-89 రోజుల అపరాధం | 90-179 రోజుల అపరాధం | 1-179 రోజుల అపరాధం |
|---|---|---|---|---|---|
| జూన్ '21 | 14.90% | 10.14% | 3.38% | 3.01% | 31.43% |
| సెప్టెంబర్' 21 | 8.64% | 5.44% | 1.74% | 2.95% | 18.77% |
| డిసెంబర్'21 | 5.03% | 3.19% | 2.14% | 3.44% | 13.80% |
| మార్చ్' 22 | 2.93% | 1.71% | 1.12% | 2.43% | 8.19% |
| జూన్ ' 22 | 2.69% | 1.44% | 1.71% | 1.85% | 7.69% |

రోజుల ప్రకారం రుణ అపరాధం




- జూన్, 2021 తో పోలిస్తే జూన్, 2022 లో అన్ని రుణ అపరాధ బక్కెట్లు క్షీణించాయి.
- మార్చ్, 2022 తో పోలిస్తే, 60 నుండి 89 రోజుల రుణ అపరాధ బక్కెట్లు తప్ప అన్ని రుణ అపరాధ బక్కెట్లు జూన్, 2022 లో తగ్గాయి.



# ఆకాంక్ష జిల్లాలు

# ఆకాంక్ష జిల్లాలు -


# జూన్ , 2022 నాటికి పర్యావలోకనం

| వృద్ధి వివరాలతో ఆకాంక్ష జిల్లాలు | జూన్ 30, 2021 | జూన్ 30, 2022 | వృద్ధి శాతం |
|---|---|---|---|
| క్రియాశీల రుణగ్రహీత వ్యాప్తి ('000) | 8,143 | 9,867 | 21% |
| వితరణ సొమ్ము (కోట్లలో) | 30,353* | 41,025** | 35% |
| క్రియాశీల రుణాలు (వేలలో) | 12,730 | 15,031 | 18% |
| పోర్ట్ ఫోలియో బకాయిలు (కోట్లలో) | 28,737 | 37,124 | 29% |
| 30+ రుణ అపరాధం | 11.80% | 3.98% | - |
| 90+ రుణ అపరాధం | 2.36% | 1.48% | - |


- జూన్ 30, 2022 నాటికి ఆకాంక్ష జిల్లాల పోర్ట్ ఫోలియో బకాయిలు రూ. 37,124 కోట్ల దగ్గిర నిలిచింది మరియు ఇది జూన్ 2021 పై జూన్ 2022 లో 29 శాతం వృద్ధిని చూసింది.
- జూన్, 2021 పై జూన్, 2022 లో ఆకాంక్ష జిల్లాలలో క్రియాశీల రుణగ్రహీతల వ్యాప్తి 21 శాతం పెరిగింది.
- జులై, 2021 నుండి సమయంలో ఆకాంక్ష జిల్లాలలో రూ. 41,025 కోట్ల విలువ గల రుణాలు వితరణ చేయబడ్డాయి
- బ్యాంకులు మరియు SFB ల 30+ మరియు 90+ రుణ అపరాధం ఆకాంక్ష జిల్లాల 30+ మరియు 90+ రుణ అపరాధం కన్నా ఎక్కువగా నిలిచింది

పోర్ట్ ఫోలియో (కోట్లలో) - జూన్ 30, 2022 నాటికి

వితరణ సొమ్ము (కోట్లలో) – Jul'21 to Jun'22




రుణదాత రకం ప్రకారం 30+ and 90+ పోర్ట్ ఫోలియో బకాయిల రుణ అపరాధం







**Note:** *రుణ వితరణ జులై 2020 నుండి జూన్ 2021 | **రుణ వితరణ జులై 2021 నుండి జూన్ 2022 | పోర్ట్ ఫోలియో బకాయిల ఆధారంగా రుణ అపరాధాలు లెక్కించబడ్డాయి



# రుణగ్రహీత స్థాయి విశ్లేషణ

## జూన్ 30, 2022 నాటికి క్రియాశీల కస్టమర్ల పోర్ట్ ఫోలియో బకాయిలు




రూ. 10 వేల కన్నా తక్కువగా పోర్ట్ ఫోలియో బకాయిలు ఉన్న క్రియాశీల రుణగ్రహీతల సంఖ్య

రూ. 10 వేల నుండి రూ.25 వేల మధ్యలో పోర్ట్ ఫోలియో బకాయిలు ఉన్న క్రియాశీల రుణగ్రహీతల సంఖ్య

రూ. 25 వేల నుండి రూ. 50 వేల మధ్యలో పోర్ట్ ఫోలియో బకాయిలు ఉన్న క్రియాశీల రుణగ్రహీతల సంఖ్య

రూ.50 వేల పైన పోర్ట్ ఫోలియో బకాయిలు ఉన్న క్రియాశీల రుణగ్రహీతల సంఖ్య


రూ.25 వేల నుండి రూ. 50 వేల పోర్ట్ ఫోలియో బాకయిుల కేటగిరిలో NBFCలు అత్యధిక రుణగ్రహీతల సంఖ్య కలిగి ఉండగా, రెండవ స్థానంలో SFB లు నిలిచాయి.

లాభాపేక్ష లేని MFI లు తప్ప , మిగిలిన రుణదాతలలో 50 శాతం కంటే ఎక్కువ రుణగ్రహీతలు రూ. 25 వేలు మరియు 25 వేల కన్నా ఎక్కువ పోర్ట్ ఫోలియో బకాయిలు కలిగిన కేటగిరిలో ఉన్నారు



# రుణ విచారణ విశ్లేషణ

# ఇండెక్స్ MFI విచారణ పరిమాణం




- కోవిడ్-19 మహమ్మారి రెండవ వేవ్ తరువాత మైక్రో ఫైనాన్స్ పరిశ్రమ కొత్త రుణాల విచారణలో మెరుగుదల చూసింది.
- మార్చి, 2021 నుండి జూన్ 2022 సమయంలో, సెప్టెంబర్, 2021 లో అత్యధిక రుణ విచారణలు కనిపించాయి.
- జూన్, 2021 తో పోలిస్తే జూన్, 2022 లో ఎక్కువ రుణ విచారణలు జరిగాయి.

## సిడ్బి గురించి

స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారతీయ చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు) 1990 లో పార్లమెంటు చట్టం ప్రకారం స్థాపించబడినది. సిడ్బి సూక్ష్మ, చిన్న (MSME రంగం) మరియు మధ్య తరహా పరిశ్రమల ప్రమోషన్, ఫైనాన్సింగ్ మరియు అభివృద్ధి అనే మూడు ముఖ్య విషయాలను అమలు చేయడానికి మరియు ఇలాంటి కార్యకలాపాల్లో నిమగ్నమైన ఇతర సంస్థలతో సమన్వయం చేయడానికి ప్రధాన ఆర్థిక సంస్థగా ఆదేశించబడినది. గత ఎన్నో సంవత్సరాలుగా, సిడ్బి వివిధ ఆర్థిక మరియు అభివృద్ధి చర్యల ద్వారా, సమాజంలోని వివిధ వర్గాలలోని ప్రజల జీవితాలపై, MSME రంగం మొత్తంలో సంస్థలను ప్రభావితం చేసింది. ఇదే కాకుండా, సిడ్బి MSME పర్యావరణ వ్యవస్థలో అనేక విశ్వసనీయ సంస్థలతో ఒడంబడిక చేసి, ఈ రంగం అభివృద్ధికి సహాయ పడుతోంది.

విజన్ 2.0 లో భాగంగా, MSME రంగంలో ఉన్న సమాచార అసమానతను పరిష్కరించడానికి సిడ్బి వివిధ కార్యక్రమాలకు నాయకత్వం వహించింది. ఈ దిశలో, మైక్రోఫైనాన్స్ పల్స్ కాకుండా, (1) MSMEల యొక్క అవసరాలు, పనితీరు, చెప్పే MSME పల్స్ మరియు (2) MSE యొక్క మనోభావాలు మరియు ఆకాంక్షలను అంచనా వేయడానికి, పరిరంగం స్పాట్ లైట్లు, పరిరంగం రంగాల సమగ్ర నివేదిక కొరకు (CRISIDEX) క్రిసిడెక్స్ మరియు (3) ఫింటెక్ రుణ విభాగంలో క్రెడిట్ డాటా పై అంతరదృష్టి కొరకు FINTECH PULSE కు నాయకత్వం వహించింది

## మైక్రోఫైనాన్స్ రంగంలో సిడ్బి

మన దేశ ఫైనాన్స్ అంతర్గ్రాహ్య అజెండాలో మైక్రోఫైనాన్స్ ను కూడా కలపడానికి / పెంచడానికి మరియు మద్దతు ఇవ్వడానికి, సిడ్బి మార్గదర్శక పాత్ర పోషించింది. మైక్రోఫైనాన్స్ రంగం లో, మార్చి, 2020 నాటికి బ్యాంక్ 100 MFI లకు 19,871 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. సిడ్బి MFI లకు ఋణం మరియు ఈక్విటీ మద్దతు ఇవ్వడమే కాకుండా, ఈ సంస్థలలో సామర్థ్యాన్ని పెంపొందించే మద్దతుతో పాటు సమ్మతి అంచనా సాధనలు (కంప్లైయెన్స్ అసెస్మెంట్ టూల్స్) కూడా ఏర్పరిచి ఏకీకృతమైన పాలన సంస్కృతిని స్థాపించింది. MFI పరిశ్రమలను ప్రారంభం నుండి పూర్తి స్థాయి పరిశ్రమలగా పరివర్తించడానికి హ్యాండ్‌హోల్డింగ్ మాత్రమే కాకుండా, సిడ్బి 8 భాగస్వామి MFI లను చిన్న విత్తీయ బ్యాంకులగా మరియు యూనివర్సల్ బ్యాంకులగా పరివర్తన చేయడానికి దోహదపడింది. ఒక గణనీయమైన విజయం ఏమిటంటే, MFI ఋణాలలో చిన్న రుణాలను నేరుగా సిడ్బి నుండి (భాగస్వామ్య ఏర్పాట్ల ద్వారా) అందుబాటులో ఉంచడం మరియు మార్కెట్ కన్నా తక్కువ వడ్డీ రేట్లలో అందించడం జరిగినది. ఈ దిశలో ఒక కొత్త అంకురార్పణం - ప్రయాస్ ద్వారా సిడ్బి భాగస్వామ్య ఏర్పాట్ల ద్వారా, పరిరంగం చిట్టాలో దిగువలో ఉన్న చిన్న రుణగ్రహీతలకు 0.50 లక్షల నుండి 5 లక్షల మధ్యలో చిన్న టికెట్ సైజు రుణాలను మార్కెట్ రేట్ల కంటే తక్కువ రేట్లలో అందించడం జరిగినది.

## ఈక్విఫాక్స్ గురించి

ఈక్విఫాక్స్((NYSE-EFX) లో, జ్ఞానం పురోగతిని నడిపిస్తుందని మా నమ్మకం. ఈక్విఫాక్స్ విశ్వంలో సమాచారానికి సంబంధించిన పరిష్కారం కోసం స్థాపించబడిన సంస్థ. ఈ సంస్థ ప్రత్యేకమైన డాటా, వినూత్న విశ్లేషణలు, సాంకేతికత మరియు పరిరంగమ నైపుణ్యంను ఉపయోగించి జ్ఞానాన్ని అంతర్దృష్టిగా మార్చడానికి ప్రయత్నిస్తుంది. ఈ అంతర్దృష్టి వ్యాపారం మరియు వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడుతుంది. విభిన్న డేటా, అనలిటిక్స్ మరియు క్లౌడ్ టెక్నాలజీ యొక్క మా ప్రత్యేక సమ్మేళనం ప్రజలను ముందుకు తీసుకెళ్లడానికి శక్తి నిర్ణయాలకు అంతర్దృష్టులను అందిస్తుంది. ప్రధాన కార్యాలయం అట్లాంటా లో ఉంది మరియు ప్రపంచ వ్యాప్తంగా 11,000 మంది ఉద్యోగులను కలిగి ఉంది. EQUIFAX ఉత్తర అమెరికా, మధ్య మరియు దక్షిణ అమెరికా, యూరోప్ మరియు ఆసియా పసిఫిక్ ప్రాంతంలోని 25 దేశాలలో కార్యకలాపాలు నిర్వహిస్తుంది లేదా పెట్టుబడులను కలిగి ఉంది. మరింత సమాచారం కోసం, equifax.com ని సందర్శించండి

### నిరాకరణ

మైక్రోఫైనాన్స్ పల్స్ (రిపోర్ట్) ను ఈక్విఫాక్స్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఈక్విఫాక్స్) తయారు చేస్తుంది. నివేదికను యాక్సెస్ చేయడం మరియు ఉపయోగించడం ద్వారా, అటువంటి ఉపయోగం ఈ నిరాకరణకు లోబడి ఉంటుందని వినియోగదారులు అంగీకరిస్తున్నారు మరియు ఒప్పుకుంటున్నారు. ఈ నివేదిక సెప్టెంబర్ 2020 నాటికి మైక్రోఫైనాన్స్ సంస్థల ద్వారా మరియు ఈక్విఫాక్స్ సభ్యులు గణనీయంగా అందించబడిన సమాచారం పై ఆధారపడి ఉంది. ఈక్విఫాక్స్ ఈ రిపోర్ట్ తయారీలో సహేతుకమైన జాగ్రత్త తీసుకుంటుంది కానీ, సమర్పించిన సరికాని లేదా సరిపోని సమాచారం వల్ల కలిగే ఖచ్చితత్వం, లోపాలు మరియు / లేదా లోపాలకు ఈక్విఫాక్స్ బాధ్యత వహించదు. ఈక్విఫాక్స్ రిపోర్ట్ మరియు / లేదా దానిలోని సమాచారం యొక్క సమర్థత లేదా పరిపూర్ణతకు హామీ ఇవ్వదు. ఏదైనా నిర్దిష్ట ప్రయోజనం కోసం అనుకూలత లేదా రిపోర్టుపై ఏదైనా ప్రాప్యత లేదా ఆధారపడటానికి ఈక్విఫాక్స్ బాధ్యత వహించదు మరియు ఈక్విఫాక్స్ అన్నింటినీ స్పష్టంగా నిరాకరిస్తుంది. ఈ రిపోర్ట్ లో ఈక్విఫాక్స్– 1) అప్పు ఇవ్వాలా / ఇవ్వకూడదా అని మరియు 2) సంబంధిత వ్యక్తి / సంస్థతో ఏదైనా ఆర్థిక లావాదేవీల్లోకి ప్రవేశించాలా ప్రవేశించకూడదా అనే విషయాల పై ఎటువంటి సిఫారిసు / అంగీకారం ఇవ్వడం లేదు. నివేదికలో ఉన్న సమాచారం సలహాలను కలిగి ఉండదు మరియు వినియోగదారు ఈ నివేదికలో ఉన్న సమాచారం ఆధారంగా ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు దానిలో వివేకం ఉన్న అన్ని విషయాలలో అవసరమైన విశ్లేషణలు నిర్వహించాలి. ఈ రిపోర్ట్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీస్ (రెగ్యులేషన్) చట్టం 2005, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీస్ రెగ్యులేషన్స్, 2006, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలు నియమాలు, 2006 లో ఉన్న నిబంధనల ద్వారా నిర్వహించబడుతుంది. ముందస్తు అనుమతి లేకుండా నివేదికలోని ఏ భాగాన్ని కాపీ చేయకూడదు, పంపిణీ చేయకూడదు, ప్రచురించకూడదు.

గమనిక : ఈ తెలుగు అనువాదంలో ఏదైన అస్పష్టత / వ్యత్యాసం ఉంటే, ఇంగ్లీష్ / హిందీ ఎడిషన్ సందర్శించండి. ఇంగ్లీష్ / హిందీ వెర్షన్‌లోని సంబంధిత కంటెంట్ / సందర్భం ప్రబలంగా ఉంటుంది.

Note-In case of any ambiguity/discrepancy in the translated contents in vernacular (vis a vis English / Hindi edition), the respective content/context in English / Hindi version will prevail

## సంప్రదింపు వివరాలు


ఈక్విఫాక్స్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
యూనిట్ సంఖ్య. 931, 3 వ అంతస్తు, బిల్డింగ్ సంఖ్య 9,
సాలిటైర్ కార్పరేట్ పార్క్ అంధేరి ఘటకోపర లింకు రోడ్డు, అంధేరి (ఈస్ట్), ముంబై

**Toll Free No.: 1800 2093247**
**ecissupport@equifax.com**

స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్వావలంబన భవన్ , ప్లాట్ నం. సీ-11, 'జి ' బ్లాక్, బాంద్రా కుర్ల కాంప్లెక్స్
బాంద్రా (ఈస్ట్) ముంబై - 400 051 మహారాష్ట్ర

**Toll Free No.: 1800 226753**
**www.sidbi.in/en**




Copyright © 2022, Equifax Inc., Atlanta, Georgia. All rights reserved. Equifax is a registered trademarks of Equifax Inc.